# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-1 16, అక్టోబరు, 2014

పోర్చుగల్‌కు చెందిన వరల్డ్ ప్రెస్ కార్టూన్ సంస్థ ఏటా ప్రపంచ స్థాయిలో ఉత్తమ ఎడిటోరియల్ కార్టూన్లు, క్యారికేచర్లకు ప్రకటించే గ్రాండ్ ప్రిక్స్ అవార్డు ఈ ఏడాది తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ కార్టూనిస్ట్ పామర్తి శంకర్‌కు దక్కడం పట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు హర్షం వ్యక్తం చేశారు. గ్రాండ్ ప్రిక్స్ అవార్డు ఆసియాకు చెందిన వారికి దక్కడం ఇది తొలిసారి కావడం పట్ల ముఖ్యమంత్రి పామర్తి శంకర్‌కు అభినందనలు తెలిపారు. అన్ని రంగాలలో తెలంగాణకు చెందిన వ్యక్తులు అత్యున్నత స్థాయిలో రాణించాలని ముఖ్యమంత్రి అకాంక్షించారు.

-----------------------------------------------------

సిపిఆర్ఓ టు సిఎం